


# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక




సంపుటి: 01 సంచిక : 253. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ గురువారం.26.06.2025 పేజీలు:4, వెల:రూ.1.00




## కోర్ అర్బన్ రీజియన్‌పై సమగ్ర పాలసీ



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: కోర్ అర్బన్ రీజియన్‌కు సంబంధించి ప్రత్యేకంగా సమగ్ర పాలసీ తయారుచేయాలనీ, సెమీ అర్బన్, రూరల్ ఏరియాలపైనా ఒక స్పష్టమైన విధానంతో ముందుకు వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పెరుగుతున్న హైదరాబాద్ జనాభాను దృష్టిలో పెట్టుకుని వచ్చే 25 ఏండ్లకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. హైదరాబాద్ నగరం లో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ అధికారు లకు సూచించారు. బుధవారం హైదరాబాద్‌లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవెలప్‌మెంట్ పై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో కొనసాగుతున్న తాగునీటి సరఫరా, సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల పనుల ప్రస్తుత పరిస్థితిని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ%ో%అసంపూర్తిగా ఉన్న పనులను వీలైనంత త్వరంగా పూర్తిచేయాలని ఆదేశించా రు. నగరంలో శానిటేషన్ విషయంలో నిర్లక్ష్యం వహించొద్దనీ, వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, చికున్‌గున్యా లాంటి సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వానాకాలంలో డ్రెయినేజీ ఓవర్ ఫ్లో ఉండకుండా గట్టి చర్యలు తీసుకో వాలన్నారు. తాగునీరు కలుషితం కాకుండా చూడటంతో పాటు, దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్‌లో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులకు సూచించారు. తాగునీటి సరఫరా, డ్రెయినేజీ, రోడ్లు, మెట్రో కనెక్టివిటీ, ఎలివేటెడ్ కారిడార్లకు సంబంధించి పూర్తి ప్రణాళికలతో రావాలని ఆదేశించారు. సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్, హెచ్ఎండీఏ పరిధిలోని ఎమ్ఏయూడీ కార్యదర్శి ఇలంబర్తి, హెచ్ఎండీఏ కమిషనర్‌సర్ఫరాజ్ అహ్మద్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ.కర్ణన్, ఎఫ్‌సీడీఏ కమిషనర్ కె. శశాంక, హెచ్ఎం డబ్ల్యూఎస్ఎస్‌బీ ఎమ్‌డీ అశోక్ రెడ్డి, ఎమ్ఆర్‌డీసీఎల్ ఎమ్‌డీ ఈవీ నర్సిం హారెడ్డి, మెట్రో ఎమ్‌డీ ఎన్వీఎస్.రెడ్డి, పాల్గొన్నారు.

## మూడు నెలల్లో పంచాయతీ ఎన్నికలు

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ సర్పంచులు, వార్డు మెంబర్ల పదవులకు మూడు నెలల్లోగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వంతోపాటు రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేస్తూ తీర్పు వెల్లడించింది. ఎన్నికల నిర్వహణకు సెప్టెంబర్ 30 తుదిగడువుగా విధించింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మాధవీదేవి బుధవారం తీర్పునిచ్చారు. నల్లగొండ జిల్లా మల్లేపల్లి, కుర్మపల్లి తాజా మాజీ సర్పంచులు పార్వతి, శ్రీనివాస్, జనగాం జిల్లా కాంచనపల్లి తాజా మాజీ సర్పంచ్ విజయ, నిర్మల్ జిల్లా తల్వేడ తాజా మాజీ సర్పంచ్ అనిల్‌కుమార్, కరీంనగర్ జిల్లా చంగర్ల తాజా మాజీ సర్పంచ్ వేణుగోపాల్, నిజయతీగూడెం తాజా మాజీ సర్పంచ్ మురళీధర్ హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీరి తరఫు న్యాయవాదులు చేసిన వాదనలను హైకోర్టు ఆమోదించింది. 'గ్రామ పంచాయతీల పదవీకాలం 2024, జనవరి 31తో ముగిసింది. రాజ్యాంగం ప్రకారం పదవీకాలం ముగిసేలోపే ఎన్నికలు నిర్వహించాలన్న దానిపై రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకోవాలి. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం చేయాలి. గత పాలకవర్గాల పదవీ కాలం పూర్తయి 14 నెలల కంటే ఎక్కువ సమయమే అయింది.



# ఎమర్జెన్సీ..ఒక చీకటి యుగం.

## అధికారం కోసమే ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ ప్రకటించారు. ఎమర్జెన్సీ హీరోలకు నివాళులు.

## ముధోల్ శాసన సభ్యులు పవార్ రామరావు పటేల్ గారు .

## నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ గారు స్టేట్ స్పోక్ పర్సన్ సంగప్ప

అమృత్ తెలంగాణ భారత దేశంలో అత్యవసర పరిస్థితి 1975 నుండి 1977 వరకు 21 నెలల కాలం అప్పటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ దేశ వ్యాప్తంగా అత్యవసర పరిస్థితి ప్రకటించారని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్, నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ గారు, స్టేట్ స్పోక్ పర్సన్ సంగప్ప గారు పేర్కొన్నారు.

ఎమర్జెన్సీ.. ఓ చీకటి యుగమని అప్పుడు జరిగిన విషయాలను గుర్తు చేశారు. జూన్ 25 ఎమర్జెన్సీ వ్యతిరేక దినం సందర్భంగా నిర్మల్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో ప్రజలతో,మేధావులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.."1975 జూన్ 25 న అప్పటి దేశ ప్రధాని ఇందిరా గాంధీ అత్యవసర పరిస్థితి విధించినప్పుడు ప్రజాస్వామ్య వాదుల్ని ,ప్రతి పక్ష పార్టీ నేతలను అత్యంత క్రూరంగా వేధించారని తెలిపారు.మన దేశంలో రాజ్యాంగమే అత్యుత్తమమైనది. ప్రజా స్వామ్య విలువలున్న భారత దేశంలో రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేశారని, జూన్ 25 ను ఎప్పటికీ మర్చిపోలేమని పేర్కొన్నారు.

అది దేశ చరిత్రలో నే చీకటి యుగమన్నారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా భారతీయ జన సంఘ్, ఆర్ఎస్ఎస్ నేతలు ముందుండి పోరాటం చేశారని,దీంతో నియంతృత్వంపై ప్రజాస్వామ్యం విజయం సాధించిందని పేర్కొన్నారు. ఎమర్జెన్సీతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి, చరిత్రను ఏమర్చే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ పార్టీనీ ప్రజలు నమ్మే పరిస్థితిల్లో లేరని అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఎమర్జెన్సీ హీరోలకు నివాళులు.. అత్యవసర పరిస్థితులను ఎదురించి,ప్రజాస్వామ్యం కోసం

పోరాడిన ఎమర్జెన్సీ హీరోలకు బీజేపీ నేతలు నివాళులు అర్పించారు. ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా పోరాడిన మహనీయులందరికీ దేశం సెల్యూట్ చేస్తుందని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్, అయ్యన్న గారి గారు భూమయ్య, మాజీ జిల్లా అధ్యక్షులు అంజు కుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు సామ రాజేశ్వర్రెడ్డి మెడిసిమ్మె రాజు, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు రజిని వైద్య,పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు దశరథ్ పోశెట్టి, ఆడేపు సుధాకర్ మండల అధ్యక్షులు కాల్వ నరేష్, బరుకుంట నరేందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు బండ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్లో లో భారీ వర్షం లో మహా అన్నదానం





వర్షంలోనూ అన్నం పెడుతున్న తిరుమల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : తిరుమల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు బండ అనిల్ కుమార్ ఆధ్వర్యంలొ రైల్వే స్టేషన్లో లొ భారీ వర్షం లో మహా అన్నదాన కార్యక్రమన్నీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు బండ అనిల్ కుమార్ మరియు ట్రస్ట్ సభ్యులు మహేందర్ , సామల రవి మణి , రాజు యాదవ్, బండ సునీల్ కుమార్, కుర్ర నరేష్ ,అనుముల ఉదయ్ కిరణ్,అయతీ సుమంత్, బండ మల్లికార్జున్, పాల్గొనడం జరిగింది...

# కాలానుగుణ వ్యాధుల నిర్మూలనకు ముందస్తు చర్యలు తీసుకోవాలి అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.



అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



వైద్య అధికారులు

జిల్లాలో వర్షాకాలంలో వ్యాపించే కాలానుగుణ వ్యాధుల నియంత్రణకు వైద్యశాఖ పటిష్ట చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో జిల్లా వైద్యాధికారులతో సమావేశం నిర్వహించిన ఆయన, కాలానుగుణ వ్యాధుల నివారణ, టిబి వ్యాధి నిర్మూలన తదితర అంశాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాకాలంలో వ్యాధులు విస్తరించే ప్రమాదం ఉన్నందున ముందుగానే ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరిపడినన్ని వ్యాధి నిర్ధారణ కిట్లు, ఔషధాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. టిబి వ్యాధిని నిర్మూలించేందుకు టిబి ముక్త భారత్ కార్యక్రమం పరిధిలో అధికారులు పూర్తిస్థాయిలో కృషి చేయాలని ఆదేశించారు. టిబి బాధితులకు సమయానికి వైద్య సేవలు అందించి, వారిని ఆరోగ్యవంతులుగా మార్చాల్సిన బాధ్యత వైద్యాధికారులదేనని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా. రాజేందర్, డి.సి.ఎచ్ డా. సురేష్, వైద్య శాఖ అధికారులు రవీందర్, రాజా రమేష్, ఆశిష్ రెడ్డి, బోజా రెడ్డిడాక్టర్ విజయానంద్ తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి ఖానాపూర్ ఫారెస్ట్ డివిజన్‌కి అదనపు బాధ్యతలు స్వీకరించిన ఉట్నూర్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ రేవంత్ చంద్ర బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌ను కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో పూల మొక్కను అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. అటవీ శాఖకు సంబంధించిన పలు కీలక అంశాలు, జిల్లాలో అటవీ సంరక్షణ, వనమహోత్సవం, వన్యప్రాణుల సంరక్షణ తదితర అంశాలపై చర్చించారు.

# జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను తెలంగాణ గజిటెడ్ఆఫీసర్స్ అసోసియేషన్ కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసింది



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను తెలంగాణ గజిటెడ్ఆఫీసర్స్ అసోసియేషన్ (TGOs) నిర్మల్ జిల్లా కార్యవర్గం బుధవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసింది. సీసీఎల్ఏ ఇచ్చిన జీవో మేరకు అసోసియేషన్ భవనం నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించాలని వారు కలెక్టర్ ని కోరారు. అసోసియేషన్ ప్రతినిధుల వినతి అంశంపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ కు TGOs అసోసియేషన్ జిల్లా కార్యవర్గం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు డా. పి. జి. రెడ్డి, జిల్లా కార్యదర్శి ధాత్రికా రమేష్, అసోసియేట్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, జాయింట్ సెక్రటరీ సుధర్శన్, పబ్లిసిటీ సెక్రటరీ విష్ణువర్ధన్, ఆఫీస్ సెక్రటరీలు రాజమల్లు, క్రాంతి కుమార్, స్పోర్ట్స్ సెక్రటరీ వినోద్ కుమార్, ఈసీ సభ్యులు శ్రీహరి, జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు సత్వరం అందేలా చర్యలు

## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి లో ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్,

నిర్మల్ జిల్లా కుంటాల జూన్ 25 అమృత్ తెలంగాణ కుంటాల మండల కేంద్రంలో రైతు వేదికలో ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ ప్రభుత్వం పథకాలు ప్రజలకు సత్వరం అందేలా చర్యలు చేపడుతున్న మని కుంటాల మండల కేంద్రంలోని రైతు వేదిక నందు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 32 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కులను పంపిణి చేసిన సందర్భంగా అయన మాట్లాడారు. గతం కంటే భిన్నంగా ధరఖాస్తు చేసుకున్న స్వల్ప కాలం లోనే లబ్ధిదారులకు చెక్కులు అందించడం జరుగుతుందన్నారు. లక్ష రూపాయలతో పాటు కాంగ్రెస్ సర్కార్ తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.. ప్రభుత్వం హామీలను విస్మరించిందని ఈ విషయం పై అసెంబ్లీ లో మాట్లాడతానన్నారు.పేద కుటుంబాల కుమార్తెల పెళ్లిళ్లకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచే ఈ పథకాలు ఎంతో మంది జీవితాల్లో వెలుగు నింపుతున్నాయని ఇప్పుడున్న రేవంత్ సర్కార్ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీలు కూడా సరిగ్గా నెరవేర్చడం లేదని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరేవరకు ప్రజల పక్షాన



కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

పోరాడుతామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ మండల సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సంబధిత అధికారులు, లబ్ధిదారులు , తదితరులు ఉన్నారు.

# సోనాల మండల మహర్ సంఘం నూతన అధ్యక్షుడు నీ సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు

అమృత్ తెలంగాణ సోనాల మండలం న్యూస్ సోనాల మండల మహర్ సంఘం అధ్యక్షులు గా నూతనంగా ఎన్నికైన శంకర్ సోనాల మండల కాంగ్రెస్ శ్రేణులు శాలువాతో సత్కరించారు, అధ్యక్షుడు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కి మరియు మన గ్రామ అభివృద్ధి కి నా వంతుగా ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు గుడాల శేఖర్, PACS డైరెక్టర్ లోలపు పోశెట్టి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు భోజన్న,తుల అజయ్, మహేష్, రాజేష్, సుదీర్, అమృత్ రావ్, జ్ఞానేశ్వర్, గంగాధర్, ప్రభాకర్, శ్యామ్ రావ్, బోథ్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుడాల అనీష్ తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎంపీ సోయం బాపూరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ ఎస్ కార్యకర్తలు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజవర్గంలో ఇచ్చొడ మండలంలోని కేశవ్ పట్నం గ్రామం గ్రామానికి చెందిన పలువురు బిఆర్ ఎస్ కార్యకర్తలు మాజీ ఎంపీ సోయం బాపూరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. పార్టీలో చేరిన వారికీ మాజీ ఎంపీ సోయం బాపూరావు గారు పార్టీ కండువాలు వేసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ ఎంపీ మాట్లాడుతూ వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతిఒక్కరు కృషి చేసి సైనికుల్లా పని చేయాలన్నారు. నియోజవర్గ వ్యాప్తంగా పార్టీని బలోపేతం చేస్తూ బిఆర్ ఎస్ పార్టీకి ఒక్క సిటు రాకుండా ప్రతి ఒక్క కార్యకర్త పని చెయ్యాలని సూచించారు. పార్టీలో bi చేరిన వారిలో షైక్ యాకుబ్, షైక్ జైనుల్, షైక్ మొహమ్మద్, షేక్ ఇంతియాజ్, షేక్ హాసిన్ కరీం, ఫిరోజ్, అజగర్, అలీం,



మారుతీ పటేల్ తదితరులు ఉన్నారు.

# రైతుల పంట పెట్టుబడికి బాసటగా రైతు భరోసా

## జిల్లాలో రూ.268.85 కోట్లు రైతుల ఖాతాల్లోకి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం ద్వారా నిర్మల్ జిల్లాలో ఇప్పటివరకు రూ.268.85 కోట్ల నిధులు రైతుల ఖాతాల్లోకి జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం నాటికి జిల్లాలోని 1,88,599 మంది రైతుల ఖాతాల్లో డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ (DBT) విధానంలో నిధులు చేరినట్లు వెల్లడించారు. వర్షాకాలం పంటల సాగు ప్రారంభానికి ముందే పెట్టుబడి నిధులు అందడంతో రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. రైతుల ఆర్థిక భద్రత పెంచడం, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపర్చడం రైతు భరోసా లక్ష్యమని వివరించారు. పెట్టుబడి భారం తగ్గడంతో రైతులకు మేలు జరుగుతోందన్నారు. చివరి గుంట భూమి ఉన్న రైతుకు కూడా ఈ పథకం ప్రయోజనం



జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అందేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టంచేశారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : జూన్ 26 అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని అబ్కారీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. నిర్మల్ పట్టణంలోని శివాజీ చౌక్ నుండి ఎన్టీఆర్ స్టేడియం వరకు సాగిన ఈ ర్యాలీలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలపై వ్యతిరేక నినాదాలతో ర్యాలీ కొనసాగింది ఈ సందర్భంగా జిల్లా ఎక్సైజ్ అధికారి ఎం.ఎ. రజాక్ మాట్లాడుతూ, యువత మాదకద్రవ్యాల వైపు ఆకర్షితమవకుండా వారిలో చైతన్యం కల్గించాల్సిన అవసరం ఉందన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా కుటుంబం, సమాజాన్ని కూడా ప్రభావితం చేస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అబ్కారీ శాఖ సిబ్బంది, పలువురు అధికారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ శ్రీకాంత్ రెడ్డి పై దాడి హేయమైన చర్య..!

మల్హార్ రావు : అమృత్ తెలంగాణ: ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని నార్లపూర్ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ శ్రీకాంత్ రెడ్డిపై దాడి చేయడం హేయమైన చర్యని,ప్రభుత్వం నిందితులను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని టియుడబ్ల్యూజె (ఐజెయు) భూపాలపల్లి జిల్లా కోశాధికారి చింతల కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు.టియుడబ్ల్యూజె జిల్లా కమిటీ ఆదేశాలతో బుధవారం మండలంలోని కొయ్యూర్ ప్రెస్ క్లబ్ లో మండల ప్రధాన కార్యదర్శి శనిగల లక్ష్మన్ తో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు శ్రీకాంత్ రెడ్డిపై మంగళవారం సాయంత్రం కొంతమంది దుండగులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లుగా తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండే జర్నలిస్టులపై దాడులు నిరంతరం కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఏదైనా సమస్య ఉంటే కూర్చొని మాట్లాడాలే తప్ప, దాడులు చేయడం ఎంతవరకు సమంజసంని ప్రశ్నించారు. శ్రీకాంత్ రెడ్డిపై దాడికి పాల్పడిన వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.లేనిపక్షంలో సంఘాలకు అతీతంగా జర్నలిస్టులమంతా ఏకమై ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# జిల్లా స్థాయిలో రాష్ట్ర క్రీడల ఎంపిక పోటీలు.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేయడానికి బుధవారం నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జిల్లా స్థాయి ఎంపిక పోటీలను నిర్వహించారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ అనుమతితో ఈ పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ ఎంపిక పోటీలలో మొత్తం 46 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. 9 క్రీడా విభాగాలలో నిర్వహించిన ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జూలై 1 నుండి హైదరాబాద్ హకీంపేట్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి క్రీడల కోసం ఎంపిక చేసినట్లు డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులు శ్రీకాంత్, పెటా సెక్రటరీ భోజన్న, ఎస్జిఎఫ్ సెక్రటరీ రవీందర్ గౌడ్, పీడీలు, పీఈటీలు, విద్యార్థులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తానూర్ రైతు భరోసా సంబరాలు




అమృత్ తెలంగాణ ముధోల్ నియోజకవర్గం మండలం న్యూస్ : కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి ఆదేశానుసారం నిర్మల్ జిల్లా తానూర్ మండలం కేంద్రంలో ఈరోజు మాజీ శాసనసభ్యులు నారాయణరావు పటేల్ ఆదేశాల మేరకు తానూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హెచ్ పుండలిక్ ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలు నిర్వహించడం జరిగింది. అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారికి పాలభిషేకం చేయడం జరిగిందిరికార్డు స్థాయిలో రైతు భరోసా సన్నిధిలో జమ అన్నదాత కు మరోసారి రేవంతన్న తెలంగాణ రాష్ట్రంలోని రైతు ఖాతాలో 9000 కోట్లు 70 లక్షల మందికి రైతులకు బరస ఇచ్చిన మన రేవంతన్నకు పాలభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రకాంత్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల పక్ష పార్టీ రైతు పక్షపాలిటీ అని కొనియాడారు. రైతు భరోసా రైతులకు ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో 9,000 కోట్లు జమ చేయడం 70 లక్షల మందికి రైతులు సంబరాలు చేసుకుంటున్నారు

అందులో భాగంగా ఈరోజు మేము తానూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి పాలాభిషేకం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ తానూర్ మండలం అధ్యక్షులు హెచ్ పుండలిక్ మాజీ ఎంపీపీ చంద్రకాంత్ యాదవ్ మాజీ కో ఆప్షన్ మెంబర్ గోవింద్ రావు పటేల్ మాజీ ఎంపీటీసీ సురేష్ పటేల్ మాజీ సర్పంచ్ అబ్దుల్ ఘని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు రైతు సంబర కార్యక్రమంలో పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా నాణ్యత పెంపుకు కృషి చేయాలి. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రైవేట్ కు ధీటుగా నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సోన్ కస్తూర్బా గాంధీ బాలికల వసతి పాఠశాల (కేజీబీవీ)ను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల రిజిస్టర్లు, హాజరు, తరగతిగదులు, వసతిగృహం, మరుగుదొడ్లు, భోజనశాల, స్టోర్‌రూమ్ లను కలెక్టర్ పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేయాలని సూచించారు. విద్యార్థుల హాజరు వంద శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాల పరిసరాలను ప్రతి రోజు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ప్రతి పూట మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. అంతకుముందు పదవ తరగతి విద్యార్థులకు గణితం, ఇతర సబ్జెక్టులపై కలెక్టర్ భోధన చేశారు. బోర్డుపై లెక్కలు చేయించి, ప్రశ్నలు అడిగి విద్యార్థుల సమాధానాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు కొత్త పాఠ్యపుస్తకాలు, నోటుబుకులు, యూనిఫాంలు అందాయా? అన్న విషయాలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. బోర్డు పరీక్షలకు ఇప్పటి నుంచే ప్రణాళికతో సిద్ధం కావాలన్నారు. విద్యార్థులంతా ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ పి.రామారావు, తహసిల్దార్ మల్లేష్, ఎంపీడీవో సురేష్, విద్యాశాఖ అధికారులు పరమేశ్వర్, సలోమి, లింబాద్రి, ప్రవీణ్, ప్రధానోపాధ్యాయులు లతాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## చరిత్రలో ప్రధాని ఇందిరా గాంధీ హయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన ఎమర్జెన్సీ చీకటి దశగా మిగిలిపోతుందని ఎమ్మెల్సీ అంజి రెడ్డి, ఎమ్మెల్యే పాయల్ శంకర్ లు అన్నారు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ సంవిదాన్ హత్య దివాస్ సందర్భంగా జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమర్జెన్సీ నాటి పరిస్థితులు, అప్పటి ప్రభుత్వ విధానాలు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం కార్యక్రమ అతిథులు మాట్లాడుతూ... అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ నియంతృత్వ ధోరణిని ప్రదర్శిస్తూ దేశంపై ఎమర్జెన్సీని విధించడం

ద్వారా ప్రజాస్వామ్య ఆత్మను గొంతు నులిమి చంపేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు బ్రహ్మానందం వేణుగోపాల్. గంగారెడ్డి మరియు చంద్ర విజయ్. సంతోష్ రెడ్డి మాధవరావు చిలుకూరి జ్యోతి రెడ్డి ఆకుల ప్రవీణ్ మండలాధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు



ఎమ్మెల్సీ సన్మానిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

## బిఆరెస్ పార్టీ ఆధ్వర్యంలో అదిలాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపట్టిన సంబరాలను ఖండిస్తూ బి ఆర్ఎస్ పార్టీపక్షాన పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ గంద్రత్ రమేష్ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : బిఅరెస్ పార్టీ ఆధ్వర్యంలో అదిలాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపట్టిన సంబరాలను ఖండిస్తూ బి ఆర్ఎస్ పార్టీపక్షాన పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చినహామిలు రైతులకు, రైతుకూలీలకు నిరుద్యోగ యువతకు మహిళలకు వికలాంగులకు ఎస్సీ ఎస్టి బీసీ మైనార్టివర్గాల ప్రజలందరినీ యావత్ తెలంగాణ సమాజాన్ని ఆంధ్బుర్ని మోసంచేసింది ఇప్పటివరకు మూడువిడతల రైతుభరోసా రెండు లక్షల రుణమాఫీ డబ్బులు ఏఒక్క రతుకు కూడా పూర్తిస్థాయిలో సక్రమంగా ఇవ్వలేదు కాబట్టి మీకు సంబరాలు చేసుకొనే అరహతలేదు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది కేవలం బి ఆర్ ఎస్ కేసీఆర్ గారిని నిందిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులపై అక్రమకేసులు బానాయించడమే పనిగపెట్టుకున్నారు ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు దండుకుని గెలవాలని గత్యంతరలేని పరిస్థితిలో రైతు భరోసా డబ్బులు వేసినారని ప్రజలు ముక్తకంఠంతో మాట్లాడుతున్నారు కాబట్టి ప్రజలు ఈ ఎన్నికల్లో ఒడగొట్టి తగినబుద్ధి తప్పక చెప్తారు ఈ యొక్కసమావేశంలో ex.MPP.గంద్రత్ రమేష్ pacs ఛైర్మన్ పరమేశ్వర్ సెవ్వ జగదీష్ కుమ్ర రాజు అప్కం గంగయ్య దేవదాస్ మొత్తిరాం మొదలగువారు పాల్గొన్నారు

# కవితా సంకలనం కోసం కవితలకు ఆహ్వానం



కామారెడ్డి :అమృత్ తెలంగాణ: తెలంగాణ రచయితల వేదిక ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర రజతోత్సవ మహాసభలు అక్టోబర్ లో జరుగుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కవులతో ప్రత్యేక కవితా సంకలన గ్రంథం తీసుక వస్తున్నట్లు తెరవే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ అన్నారు. దీనికోసం ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు సంబంధించిన కవులు, రచయితలు తమ కవితలను 9849062038 నెంబర్ కు వాట్సాప్ ద్వారా తనకు కవితలను పంపించాలని, నేను చూస్తున్న తెలంగాణ అనే అంశంపై 2014 తరువాత తెలంగాణ సామాజిక, రాజకీయ, విద్య, వైద్య, ఆర్థిక రంగాలపై అభిప్రాయం కవిత రూపంలో ఉండాలని కవిత 25 లైన్లకు మించకుండా పది సంవత్సరాల తెలంగాణపై ప్రత్యేక శైలితో రాసిన కవిత చక్కగా ఉండాలని డిటిపి చేసిన కవిత చివర కవి పేరు, సెల్ నెంబర్, జిల్లా రాయాలని ఒకరు ఒక కవిత మాత్రమే పంపాలని, కవితలు పంపించడానికి జూలై 5 చివరి తేదీగా నిర్ణయించినట్టు ఆయన తెలిపారు. ఆసక్తి గలవారు ఈ మంచి అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.

# టీజీఎస్సీ పిసిఆర్ గౌరవ సభ్యురాలు జిల్లాలో ఆకస్మిక పర్యటన



కంఠేశ్వర్:అమృత్ తెలంగాణ: టీజీఎస్సీ పిసిఆర్ గౌరవ సభ్యురాలు ప్రేమలత అగర్వాల్ నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం ఆకస్మిక సందర్శనలో భాగంగా, జిల్లా కేంద్రంలో గల బాలసదనం, శిశు గృహ, జిల్లా పరిషత్ హై స్కూల్ సారంగాపూర్ సందర్శించి, పిల్లలతో సంభాషించారు. బాలసదనం శిశు గృహ లో సౌకర్యాలు మరియు సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రులు లేరని ఆందోళన చెందకుండా పిల్లలు బాగా చదువుకోవాలని మరియు ఉన్నత స్థాయిలో ఎదగాలని కోరారు. అలాగే, శిశు గృహాన్ని సందర్శించి, పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలు మరియు ప్రభుత్వం నుండి వారికి అవసరమైన మరియు పొందవలసిన సౌకర్యాల గురించి తెలియజేయాలని సూచనలు చేయలనికోరారు గౌరవ సభ్యురాలు ప్రేమలత అగర్వాల్ సారంగాపూర్‌లోని ఎంపీపీ ఎస్, జడ్పిహెచ్ఎస్, పాఠశాలలను సందర్శించి, పిల్లలకు పలు సూచనలు చేయడం జరిగింది. అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు ప్రపంచ స్థాయిలో వివిధ రంగాల్లో రాణిస్తున్నారు. అని విద్యార్థులకు మాటామంతీ ద్వారా తెలియజేశారు. అలాగే తరగతి గదుల్లో సౌకర్యాల కొరత, పాత భవనాలు, మరుగుదొడ్ల కొరత మరియు సరైన సౌకర్యాల కొరతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

# ముదిరాజ్ కులస్తులు ఆర్థికంగా బలపడే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పాయల్ శంకర్



పూజ చేస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ గాంధీ పార్క్ ఆవరణలోని భీమన్న దేవుడి ఆలయ కోసం ప్రత్యేక రూ: 3.50 లక్షల నిధులతో నిర్మించనున్న షెడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఆలయ అభివృద్ధి తోపాటు ముదిరాజ్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. నాయకులు. శివయ్య, రాము, నారాయణ, శివ.. జోగు రవి ఆకుల ప్రవీణ్. రాందాస్ రాజన్న తదితరులు ఉన్నారు

# ఎట్టకేలకు కమ్మర్ పల్లిలో కురిసిన వర్షం

కమ్మర్ పల్లి :అమృత్ తెలంగాణ: మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం రైతులకు ఎంతో ఊరాటనిచ్చింది. ఖరీఫ్ సాగు కోసం విత్తనాలు వేసుకొని వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతులకు భారీ వర్షం రైతుల కళ్లల్లో ఆనందాన్ని నింపింది. బుధవారం సాయంత్రం సుమారు అరగంట పాటు ఏకధాటిగా భారీ వర్షం కురిసింది. గత కొద్ది రోజులుగా వర్షాలు లేక రైతులు దిగాలు పడ్డారు. భూమిలో వేసిన విత్తనాలు ఎక్కడ మొలకెత్తకుండా పోతాయోనని ఆందోళన చెందారు. ప్రతిరోజు వర్షం కురవాలని వాన దేవుణ్ణి వేడుకున్నారు. రైతుల మొర ఆలకించిన వరణుడు భారీ వర్షం రూపంలో కరుణించడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

# ఎమ్మార్వో, ఎస్ఐకి ఘన సన్మానం..

రామారెడ్డి :అమృత్ తెలంగాణ: మండలంలో నూతనంగా ఎన్నుకోబడిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం పాలకవర్గం బుధవారం తహసిల్దార్ ఉమా లతకు, స్థానిక ఎస్సై రాజా రామ్ కు మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో అధ్యక్షులు రామ్ చందర్ నాయక్, జిల్లా నాయకులు రెడ్డి నాయక్, పెంట్యా నాయక్, మండల జనరల్ సెక్రెటరీ సంతోష్, ఉపాధ్యక్షులు రాంసింగ్, సర్మన్ నాయక్, సలావత్ రవి నాయక్, గంగావత్ రాజు, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుపై దాడి చేయడం సరికాదు



భూపాలపల్లి : అమృత్ తెలంగాణ: ములుగు జిల్లా తాడ్వాయి విలేఖరి శ్రీకాంత్ రెడ్డి పై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం సరికాదని భూపాలపల్లి జిల్లా కేంద్రం జర్నలిస్టులు మండిపడ్డారు. బుధవారం దాడిని నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛను హరించే సంస్కృతి సరికాదన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిస్వార్థంగా సేవలందిస్తున్న జర్నలిస్టుల హక్కులను కాలరాయాలని చూస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. అనంతరం భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ను కలిసి దాడికి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సతీష్ కుమార్, మంతెన సమ్మయ్య, సారేశ్వర్ రావు, రవి భాస్కర్, తిక్క ప్రవీణ్, సామల శ్రీనివాస్, చెరుకు సుధాకర్, ఎడ్ల సంతోష్, శేకర్, కడ పాక రవి, అంబాల సంపత్, రడపాక రమేష్, చేని శ్రీనివాస్, వనం విజయ్ , రమేష్, రాజు, సుమన్, రాజశేఖర్. తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా డబ్బుల కోసం దారుణం..




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మెదక్ జిల్లాలో దారుణ సంఘటన చోట చేసుకుంది. జిల్లాలోని హావేలి ఘనపూర్ (మం) ఔరంగబాద్ తండాలో రైతు భరోసా డబ్బులు ఇవ్వలేదని కొడవలితో తండ్రి నాలుక కోసేశాడు కసాయి కొడుకు. ప్రభుత్వం అందించిన రైతు భరోసా కింద తండ్రి కీర్యాకు ఓ ఎకరా భూమి ఉండటంతో ఆయన అకౌంట్ లో 6 వేలు రైతు భరోసా డబ్బులు జమా అయ్యాయి. అయితే, అతని అనారోగ్యము దృష్ట్యా అందులో నుంచి 2 వేలు ఆస్పత్రిలో ఖర్చు చేసాడు. అలా ఖర్చు చేసిన అనంతరం 4 వేల రూపాయలను కొడుకు సంతోష్ కి ఇచ్చాడు తండ్రి. అయితే, తనకి మిగతా 2 వేలు కూడా కావాలంటూ తండ్రి కీర్యాతో సురేష్ గొడవకు దిగాడు. ఈ నేపథ్యంలో కొడుకు సురేష్ ఆగ్రహంతో తండ్రిని కొట్టి కొడవలితో నాలుక కోసేశాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ కీర్యాని మెదక్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది

# రిపోర్టర్ పై దాడి హేయమైన చర్య: మాజీ జెడ్పీటీసీ



తాడ్వాయి :అమృత్ తెలంగాణ: ఇందిరమ్మ ఇండ్ల వ్యవహారంలో అవకతవకలు జరిగాయని ఆంధ్రజ్యోతిలో వార్త రాసినందుకు కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేక, ఆంధ్రజ్యోతి విలేఖరి శ్రీకాంత్ రెడ్డి పై దాడి చేయడం హేయమైన చర్య అని బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు, మాజీ జడ్పిటిసి రామ సహాయం శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో అత్యవసరంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు చేయడం సిగ్గుమాలిన చర్య భావిస్తున్నామని ఈ దాడికి పాల్పడిన వ్యక్తులను వెంటనే శిక్షించాలని ఆయన కోరారు. సీతక్క గురించి వార్తలు రాస్తావ్ అంటూ ఆంధ్ర జ్యోతి రిపోర్టర్ ను కొట్టిన కాంగ్రెస్ నాయకుల పై పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతుకైనా పత్రికల గొంతు నొక్కడం ఎంతవరకు కరెక్ట్ అని డిమాండ్ చేశారు. ప్రజల తరఫున ప్రశ్నించే విలేకరులపై దాడి సిగ్గుచేటు అని అన్నారు. అధికారంలో ఉండి ప్రతిపక్షాలను గొంతు నొక్కాలని చూస్తున్న కాంగ్రెస్ నాయకులు సమాజంలో జరుగుతున్న అవకతవుకొలను లోపాలను వెలికి తీసే జర్నలిస్టుపై దాడులు చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని అని అన్నారు. మంత్రి సీతక్క నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించే జర్నలిస్టులపై దాడులు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో జర్నలిస్టులకు ఎంతో స్వేచ్ఛ ఉండేదని, తగిన గుర్తింపు కూడా ఇచ్చామని జర్నలిస్టులను అన్ని రకాల ఆదుకున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షులు దండగల మల్లయ్య, మాజీ సర్పంచులు జాజ చంద్రం, మేడిశెట్టి నరసింహయ్య, మాజీ ఎంపిటిసి దానకర్ నర్సింగరావు, నాయకులు కొండూరి నరేష్, సాయిరి లక్ష్మీనరసయ్య, పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఇందారపు లాలయ్య మండల మహిళా అధ్యక్షురాలు సోమ నాగమ్మ, గ్రామ కమిటీ అధ్యక్షులు కొర్నెబెల్లి శేషగిరి, దాయి రోశయ్య, నాయకులు గండు బిక్షపతి న్యాశెట్టి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం




తాడ్వాయి :అమృత్ తెలంగాణ: రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ద్వేయ్యం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర అన్నారు. బుధవారం మండల కేంద్రము లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించి 7184 మంది రైతులకు 10,8825792 రూపాయలు, భూమి 1813763 ఎకరాలకు గాను తొమ్మిది రోజులలో రైతులకు ఇంత సాయం చేయడం దేశ చరిత్రలోనే తొలిసారి అని అన్నారు. మండల రైతులు సంతోషం వ్యక్తం చేశారని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు అభివృద్ధిని ఓర్వలేక బురద జల్లడం సరికాదన్నారు.

అకాల వర్షాల వల్ల నష్టం వస్తే పంటకు నష్టపరిహారం అందించాం, నేడు అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల కాలంలోనే దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా ఏకకాలంలో రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీ చేసిన ఘనత మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దక్కుతుందని అన్నారు. రైతు భరోసా ద్వారా ఏడాదికి పన్నెండు వేల రూపాయలు పంటకు పెట్టుబడి సాయం అందిస్తున్నామని చెప్పారు. ప్రజా ప్రభుత్వం ధరణి పోర్టల్ రద్దు చేసి భూ భారతి చట్టం తెచ్చి సాగు రైతులకు హక్కులు కల్పించింది అని అన్నారు.అలాగే అకాల వర్షాల వలన నష్టపోయిన రైతులకు కూడా కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడింది అని, ఎకరానికి పది వేల చొప్పున పంట నష్టపరిహారం ఇస్తున్నాం అని అన్నారు. గత తొమ్మిది రోజుల నుండి తొమ్మిది వేల కోట్ల రూపాయలు కోటి నలభై తొమ్మిది లక్షల ఎకరాలకు పైగా రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి అని, ఖరీఫ్ సీజన్ పెట్టుబడి కోసం రైతుల పెద్దన్నలా సి ఎం నిలబడినందుకు, రైతుల అభివృద్ధికి అనుక్షణం ఆలోచిస్తూ రైతులకు అండగా నిలబడుతున్న పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెజ్జురీ శ్రీనివాస్, ముక్తీ రామస్వామి, తుమ్మల మల్లేష్, భూషబోయిన రవి కుమార్, వాసం శ్రావణ్ , జైపాల్ రెడ్డి, ఎనగంటి నరేష్, జైపాల్ రెడ్డి, పోల్దాస్ రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# చిన్నతూండ్ల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడుగా అవినాష్

మల్హార్ రావు :అమృత్ తెలంగాణ: మండలంలోని చిన్న తూండ్ల గ్రామంలో బుధవారం ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించి, గ్రామ కమిటీ వేయడం జరిగిందని ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జి రుద్రారపు రామచేంద్రం మాదిగ, మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ మాదిగ తెలిపారు. అధ్యక్షుడుగా పులిగంటి అవినాష్ మాదిగ, ఉపాధ్యక్షులుగా పులిగంటి రాజబాపు మాదిగ, ఇందారపు భీమ్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా పులిగంటి దేవేందర్ మాదిగ, సహాయ కార్యదర్శిగా పులిగంటి రాకేష్ మాదిగ, కోశాధికారిగా పులిగంటి సాయి మాదిగ, గౌరవాధ్యక్షులుగా పులిగంటి నర్సయ్య మాదిగ, పులిగంటి రాజయ్య మాదిగ, కార్యవర్గ సభ్యులుగా మంథని పెద్ద రవి, మాదిగ, మంతిని రామ్ చరణ్ మాదిగ, నక్క వెంకటేష్ మాదిగ, జేన కార్తీక్ మాదిగ, పులిగంటి రాజసమ్మయ్య మాదిగ, జయ్ మాదిగ, వంశి మాదిగ, కన్నూరి గణేష్ మాదిగ, పులిగంటి గణేష్ మాదిగ,శ్రీధర్ మాదిగ, అంబాల శివ మాదిగ, గట్టయ్య మాదిగ, చిన్న మల్లయ్య మాదిగ, రాజయ్య మాదిగ, పులిగంటి దుర్గయ్య , మాదిగ సమ్మయ్య మాదిగ ఎన్నికైయ్యారు.




Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com